క్లుప్తంగా

నంది అవార్డుకు ఎంపిక



పగడాల శ్రీనివాస్

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన డాక్టర్ పగడాల శ్రీనివాస్ బంగారు నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన విశ్వ జనని ప్రతిభ పురస్కారం ఫౌండేషన్ అవార్డు ఇవ్వనుంది. హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో నవంబర్ 1న జరగబోయే కార్యక్రమంలో సినీ, రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా విశ్వ ప్రతిభా పురస్కారం (నంది అవార్డు) అందజేయనున్నట్లు ఆయన శుక్రవారం తెలిపారు. కాగా, శ్రీనివాస్ పాలకవీడు మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

దక్కన్ పరిశ్రమ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

హుజూర్‌నగర్ : దక్కన్ సిమెంట్ పరిశ్రమ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలకవీడు మండలంలోని దక్కన్ సిమెంట్ పరిశ్రమ.. ప్రభుత్వ భూములు, అటవీ భూములను ఆక్రమించిందని, కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు బాచబోయిన సైదులు, రంజాన్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఆలయ చైర్మన్ పాల్వాయి శ్రీనివాసరావు దంపతుల నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి వేదమంత్రోత్సవాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీదేవి భూదేవి ఉభయ దేవరులను అదిష్ఠింపజేసి కల్యాణ వేడుక జరిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొణతం వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, రాచకొండ శ్రీనివాస్‌రావు, రాచకొండ అంజయ్య, రాచకొండ రామకోటేశ్వర్‌రావు, కొణతం సీతారాంరెడ్డి, పులిజాల రమణారావు, కొణతం ఆదిరెడ్డి, భోనగిరి అంజయ్య, మాశెట్టి సైదయ్య, సైదిరెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, వీరయ్య, తదితరులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్ల కోసం హెల్త్ ఆల్ఫా స్కీమ్

హుజూర్‌నగర్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్ల కోసం ఎస్‌బీఐ జనరల్ హెల్త్ ఆల్ఫా స్కీమ్‌ను ప్రవేశపెట్టిందని ఆ బ్యాంక్ హుజూర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ హర్ జ్యోతికౌర్ వెల్లడించారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆ బ్రాంచ్‌లో సీనియర్ సిటిజనులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 56 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఈ పాలసీని తీసుకోవచ్చన్నారు. ఈ స్కీం వల్ల ప్రయోజనాలను వివరించారు. సమావేశంలో బ్యాంకు సిబ్బంది, పెన్షనర్లు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ స్థాయి అండర్–14, 17 విభాగాలలో బాల, బాలికలకు టోర్నమెంట్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ రమేష్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, స్కూల్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కిరణ్‌కుమార్, జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ గడ్డం వెంకటేశ్వర్లు, జిల్లా పీఈటీపీటీఎస్ అధ్యక్షుడు ఐతగాని శ్రీనివాసులు, స్కూల్ గేమ్స్ నియోజకవర్గ సెక్రటరీ ఏడుకొండలు, ఆజంబాబా పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ శిబిరం

గరిడేపల్లి : క్షయ రహిత సమాజం కోసం పాటుపడాలని మండల వైద్యాధికారి నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.అంజయ్యగౌడ్, కవిత, కోటేశ్వరి, ఉమ, సైదమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి

కోదాడ : ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకొని, వాటిని సాధించేందుకు కృషి చేయాలని విజన్ కళాశాల కరస్పాండెంట్ గోలి సైదయ్య కోరారు. శుక్రవారం కోదాడలోని కళాశాలలో జరిగిన జూనియర్ విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వైస్ ప్రిన్సిపాల్ అంజత్, డైరెక్టర్ అశోక్, శ్రీనివాసరావు, షరీఫ్, సైదిరెడ్డి, సీతారాం, సాధిక్, మధు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అనంతగిరి : మండలంలోని వాయిలసింగారంలో పీఏసీఎస్ తెల్లబెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ కే.హిమబిందు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ సన్నరకం ధాన్యానికి రూ.2, 389, బి గ్రేడ్ సన్నరకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర, క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, కొల్లు వీరయ్య, కొల్లు ప్రభాకర్, ఏఈఓ అన్వేష్, మోతుకూరి రాజారావు, డైరెక్టర్ బడేటి అంజయ్య, రైతులు కొల్లు సుబ్బారావు, చిన్న వెంకన్న, గుడపూరి పున్నయ్య, దేవులపల్లి నర్సింహారావు, నాగమల్లేశ్వరరావు, సైదులు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ముత్తేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మునగాల మండలంలో..

మునగాల : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ రమేష్‌దీనదయాళ్ అన్నారు. శుక్రవారం మునగాల, కొక్కిరేణి, గణపవరం పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయా సంఘాల చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, చందా చంద్రయ్య, వల్లపురెడ్డి రామిరెడ్డి, సీఈఓలు బసవయ్య, శ్రీనివాస్, సుధాకర్ సిబ్బంది ఉన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎల్.మల్సూర్‌నాయక్, సహకార సంఘం చైర్మన్ కొల్లు రామారావు, ఎస్ఐ గండమళ్ల అజయ్‌కుమార్, సీఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ గుండు శ్రీను, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్, వేపూరి సుధీర్, బాణాల నాగరాజు, కత్తి విజయ్, కాసాని గోపినాథ్, శ్రీరాముల సైదులు, కుంభజడ నరేష్, రైతులు పాల్గొన్నారు.



మోతె : ఉర్లుగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంతోష్‌రెడ్డి, తదితరులు

పాలకవీడులో..

పాలకవీడు : మండల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రాంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాకర్, ఏఓ కళ్యాణచక్రవర్తి, ఎంపీడీఓ లక్ష్మి, ఏపీఎం రామలక్ష్మి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బూషిపల్లి రాధిక, ఐకేపీ సీసీలు గురుమూర్తి, సుజాత, నాయకులు ఎన్‌వీ.సుబ్బారావు, బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామంజి పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని తహసీల్దార్ మంగా రాథోడ్ కోరారు. శుక్రవారం మఠంపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మండలంలోని పెదవీడులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబునాయక్, ఏఓ బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీఎం స్వరూపారాణి, పీఏసీఎస్ సీఈఓ తిరుపతయ్యస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మంగా

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కవిత, పీఏసీఎస్ చైర్మన్ పెండెం ముత్యాలుగౌడ్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్వారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుమ్మడెల్లి కృష్ణకుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, డైరెక్టర్లు దొంతగాని యల్లయ్య, మీసాల యోహాన్, చంద్రారెడ్డి, కోటేశ్వరరావు, లక్ష్మారెడ్డి, రమేష్, రజిత, సీతారాంరెడ్డి, వెంకటరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐ ప్రవీణ్, ఏఈఓ మనోజ్, రైతులు పాల్గొన్నారు.

మోతె మండలంలో..

మోతె : దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, సర్వారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరడవాయి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్వారం పీఏసీఎస్ సీఈఓ దోసపాటి ఉపేందర్, సొసైటీ మాజీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, గురుకృష్ణ, అశోక్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అనుమతి రద్దు

చిలుకూరు : మండలంలోని కొండాపురం గ్రామంలో ప్రతి ఏడాది ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఈ ఏడాది అనుమతులు ఇవ్వలేదు. గత ఏడాది ఇతర రాష్ట్రాల నుంచి లారీలలో అక్రమంగా వచ్చిన ధాన్యాన్ని కాంటా వేయడంపై సాక్షి పత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రికార్డులు సక్రమంగా అమలు చేయడం లేదని, అక్రమాలకు పాల్పడుతున్నారని ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అనుమతులు రద్దు చేశారు. ప్రస్తుతం చిలుకూరు, నారాయణపురం, బేతవోలు గ్రామాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.

అందుబాటులో ప్యాడీ డ్రయ్యర్



ప్యాడీ డ్రయ్యర్‌ను పరిశీలిస్తున్న ఏఎంసీ పాలకవర్గం

హుజూర్‌నగర్ : ప్రస్తుత సీజన్‌లో ధాన్యం ఆరబోత ఇబ్బందులు తొలగించేందుకు రైతుల కోసం ప్యాడీ డ్రయ్యర్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ దేశ్‌ముఖ్ రాధిక అరుణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. అవసరమైన రైతులు నిర్ణీత రుసుం చెల్లించి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. మఠంపల్లి మండలంలో సంత ఏర్పాటు చేయాలని, మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన గోదాంలు, సీసీరోడ్లు, విద్యుదీకరణ త్వరగా అందుబాటులో తీసుకురావాలని పాలకవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. చింతలపాలెం మండలంలో సీసీఎస్ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయబోతున్నామని, రైతులు పత్తిని దళారులకు అమ్ముకోకుండా సీసీఐ కేంద్రానికి తెచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలు సుమారు 50 మందికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నాగుల్ మీరా, ఎల్.నాగేశ్వరరావు, ఆర్.వెంకటరెడ్డి, జానకిరాములు, ఎం.వెంకన్న, రామచంద్రయ్య, శ్రీనివాసరావు, వెంకట్‌నారాయణ, సెక్రెటరీ సంతోష్‌కుమార్, నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘సాక్షి’పై కక్షసాధింపు చర్యలు సరికాదు



హుజూర్‌నగర్ : సాక్షి మీడియాపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడడం సరికాదని పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డిపై, కార్యాలయంపై పోలీసుల దాడులను, నిర్బంధ కాండను ఖండిస్తూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల పక్షాన వార్తలు రాసే మీడియా కార్యాలయాలపై దాడుల చేసి భయభ్రాంతులకు గురిచేసి లొంగదీసుకోవాలనుకోవడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపితే ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు బి.శ్రీనివాసచారి, ఆత్కూరి వెంకటేష్, కీత వెంకటరామనాథం, పిల్లలమర్రి శ్రీనివాస్, రామకృష్ణ, పందు వెంకన్న, వల్లపుదాస్ నాగరాజు, అంజయ్య, తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు, బాచబోయిన సైదులు, రంజాన్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు, నాయకులు

భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

అనంతగిరి : భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతగిరి మండలంలో సుమారు 1800లకు వేలకు పైగా పెండింగ్ మ్యుటేషన్లు, ఫౌతీ, భూవిస్తీర్ణ సవరణ, సాదాబైనామాలు, మిస్సింగ్ సర్వే నంబర్ వంటి దరఖస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు 48 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. తహసీల్దార్ కే.హిమబిందు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ పీఎల్ ప్రసాద్, ఆర్ఐ వెంకటనగేష్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

కోదాడ: రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తమ యూనియన్ నిరంతరం కృషిచేస్తోందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(1104) రాష్ట్ర కార్యదర్శి జి.సాయిబాబ అన్నారు. శుక్రవారం కోదాడలో జరిగిన ఆ యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నాయకుడు నాదేళ్ల బాలకృష్ణ, కె.వేణు, నేతకాని వెంకన్న, వెంకటకృష్ణ, యాదగిరి నాయుడు, నర్సింహారెడ్డి, వీరేపల్లి మధుసూధనరావు, కె.వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సోమయ్య, రవిబాబు శిరీష పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం



కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులు

మేళ్లచెరువు : ఆత్మరక్షణకు, ఆరోగ్యంగా ఉండేందుకు కరాటే అవసరమని స్థానిక ఎస్ఐ.పరమేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐడియల్ పాఠశాలలో కరాటే శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వీ.రమణకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజేఐ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

కోదాడరూరల్ : భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు అన్నారు. చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. దాడి చేసిన వ్యక్తితో పాటు అతని వెనుక ఉన్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజుమాదిగ, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్, కర్ల విజయరావు, కర్ల కాంతరావు, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, పులి నాగేశ్వరరావు, కొత్తపల్లి అంజయ్య, ఏపూరి సత్యరాజు తదితరులు ఉన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

హుజూర్‌నగర్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం హుజూర్‌నగర్ డిప్యూటీ తహసీల్దార్ కత్తుల నాగేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

చిలుకూరు : చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ శుక్రవారం చిలుకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, మండల అధ్యక్షుడు మల్లెపంగు సూరిబాబు, నాయకులు రమారావు, మౌలానా, పిచ్చయ్య, చిన వెంకటేశ్వర్లు, సిద్దెల రాములు, శివాజీ, వీరస్వామి, చందు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై చేసిన దాడి చేసిన ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కిశోర్ రాకేష్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సురిగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడవల్లి చంద్రయ్య, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, ఇంజమూరి శంకర్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, గోపి, వెంకన్న, సాయి, లక్ష్మణ్‌రావు ఉన్నారు.



నేరేడుచర్ల : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సంఘాల నాయకులు

దాడికి పాల్పడిన నిందితుడిని శిక్షించాలి

నడిగూడెం : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని వెంటనే శిక్షించాలని కోరుతూ శుక్రవారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఇంద్ర ప్రియదర్శినికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్‌కుమార్, నాయకులు గంటిపంగు సుదీప్, సంపతి లక్ష్మీనారాయణ, పాతకొట్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన

మఠంపల్లి : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం మఠంపల్లిలోని తహసీల్దార్ కార్యాయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ మంగా రాథోడ్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ప్రభు, నాయకులు సైదులు, వెంకటేశ్వర్లు, నవీన్, నగేష్, ఇమానేలు, జోజి, జాను, రమేష్, కనకయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

మునగాల : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్.గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ స్వప్నకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, వీహెచ్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గోవిందచారి, నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, జిల్లపల్లి కృష్ణ పాల్గొన్నారు.



మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మోతెలో..

మోతె : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై బూటు విసిరి దాడికి పాల్పడడాన్ని ఖండిస్తూ ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు శుక్రవారం మోతె తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఎం.వెంకన్నకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బైరపంగు విజయ్, జిల్లా నాయకులు మారపంగు రామాంజి, బొర్ర సునిల్, యాతాకుల ప్రభాకర్, నవిలె గణేష్, నాగయ్య, రవి, ప్రభంజన్, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిని దేశద్రోహిగా ప్రకటించాలి

గరిడేపల్లి : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని దేశద్రోహిగా ప్రకటించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న అన్నారు. సీజేఐ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నిరసన తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కవితకు అందజేశారు. కార్యక్రమంలో దూరే వినోద్, సతీష్, ఆలంపల్లి శేఖర్, పవన్, నకిరేకంటి రవి, మీసాల అరవింద్, రేవూరి సాయికిరణ్, నాగరాజు, నాగార్జున, మైసయ్య, రవీందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

మోతె : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శనివారం చేపట్టబోయే బీసీ బంద్‌కు ప్రజలంతా మద్దతు పలికి విజయవంతం చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు పిలుపునిచ్చారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలో బీసీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు బాషపంగు సునిల్, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు సురేష్, పజ్జూరి నాగరాజు, మండవ రాము, విప్లవ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు నవ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అమ్మాజీ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

మఠంపల్లి : రాష్ట్ర బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయనాయుడు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, వెంకట్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం చిలుకూరు మండలం కేంద్రంలో నిర్వహించబోయే బీసీ బంద్‌లో బీసీలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం చిలుకూరులోని సీపీఐ భవన్‌లో జరిగిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి సాహెబ్ అలీ, నాయకులు పిల్లుట్ల కనకయ్య, చిలువేరు ఆంజనేయులు, చేపూరి కొండలు, తిరుమలరావు, మౌలానా పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న బీసీ జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరావు

గరిడేపల్లి : రాష్ట్రంలో శనివారం నిర్వహించతలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు కోరారు. శుక్రవారం వారు స్థానికంగా మాట్లాడుతూ.. బంద్‌కు మాదిగ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మధు, సాయి, సంపత్, ఉదయ్, సతీష్, అంజి పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు

హుజూర్‌నగర్ : బీసీ బంద్‌కు అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయని బీసీ జేఏసీ కన్వీనర్ ధూళిపాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో వివిధ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బంద్‌కు బార్ అసోసియేషన్ మద్దతు

తెలంగాణ రాష్ట్ర బంద్‌కు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి సాముల రామిరెడ్డి, చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని వారు పేర్కొన్నారు.

పారదర్శకమైన సేవలు అందించాలి

- ఎస్పీ నరసింహ

మఠంపల్లి : ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని ఎస్పీ నరసింహ పోలీస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో వాహనాలు నిలిపే షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి, స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత, అంతరాష్ట్ర సరిహద్దులపై నిఘా, అక్రమ రవాణా, ఫిర్యాదుల రికార్డుల నిర్వహణ, డయల్ 100 కాల్స్‌పై స్పందన, పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా మొదలగు అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే నేరాలు, దొంగతనాలు తగ్గాయని తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దులో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సీఐ చరమందరాజు, ఎస్సై బాబు, సిబ్బంది అంజన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సందీప్, సుమన్, అంజి పాల్గొన్నారు.



మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో సామగ్రిని పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

అనంతగిరి పోలీస్‌స్టేషన్ తనిఖీ

అనంతగిరి : అనంతగిరి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఎస్పీ నరసింహ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల పనితీరు, రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో సుమారు 10 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉండటంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ఉన్నందున ఇసుక, గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమంగా రాష్ట్రంలోకి రాకుండా నిఘా ఉంచాలన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పోలీస్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ ఎం.నవీన్‌కుమార్, ఏఎస్ఐ సీహెచ్ లింగారెడ్డి, షేక్ జానిమియా, జే.శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టు..

మఠంపల్లి: జిల్లాలో సరిహద్దు ప్రాంతమైన మఠంపల్లి మండలం మట్టపల్లి వద్ద ఆంధ్రా–తెలంగాణ బోర్డర్‌లో కృష్ణానదిపై ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టును శుక్రవారం జిల్లా ఎస్పీ కొత్తపల్లి.నరసింహ తనిఖీచేశారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయనవెంట సీఐ జి.చరమందరాజు, ఎస్ఐ పెదపంగ బాబు ఉన్నారు.

మెగా జాబ్‌మేళాకు పటిష్ట భద్రత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఈనెల 25న నిర్వహించే మెగా జాబ్‌మేళాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ భద్రత కల్పిస్తామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. శుక్రవారం ఆయన హుజూర్‌నగర్ పట్టణంలోని మెగా జాబ్‌మేళా ప్రాంగణమైన పెరల్స్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్‌ను సందర్శించి ఏర్పాట్ల వివరాలను తెలుసుకుని మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ చరమందరాజు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్ఐ మోహన్ బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, నాయకులు తన్నీరు మల్లికార్జున్, కోతి సంపత్‌రెడ్డి, సులువ చందూ, కోడి ఉపేందర్, గణేష్, బాబు రావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

రామకృష్ణనాయక్‌కు అభినందన

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో కరాటే మాస్టర్‌గా చేస్తున్న బి.రామకృష్ణనాయక్ సుమన్ చోటా ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా చెన్నై ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తారీకున నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ బుక్ లో చోటు సాధించినట్లు హెచ్ఎం పీవీ రమణారావు తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆయనను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ

మునగాల : మండలంలోని ముకుందాపురంలో గల ఇందిరా వృద్ధాశ్రమంలో శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవం సందర్భంగా కోదాడ వికాస తరంగిణి ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు నాగుబండి లక్ష్మయ్య, హైమావతి, సూరి, రాఘవరావు, పద్మావతి, రంగా, జ్యోతి, నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, వేమూరి సత్యనారాయణ, శ్రీనివాసరావు, గుర్వయ్య తదితరులు ఉన్నారు.